
"ఉప్పుకప్పురంబు ఒక్కపోలికనుండు....రుచుల జాడవేరు" అన్నాడు వేమన్న. కథకుడు రాసే కథలూ కథకుడి కథలూ ఒక్క పోలికలో వుండవు, రుచులజాడ ఒక్కటిగా వుండొచ్చేమో! అందునా ఇందునా అది "స్వార్థం" రుచి కనుక.

# కథకుని కథ

తోడువంటి కాశీపతిరావు



సాయంత్రం ఏడు కావస్తోంది.

టెలిగ్రాఫ్ తీగలమీద తోకతో బేలన్సుకాస్తూ చల్లగాలికి తూలుతూ కూర్చున్న ఒంటికాకిలా డాబా పిట్టగోడమీద రెండుకాళ్ళూ మీదికెత్తి కూర్చున్నాడు రచయిత.

దూరంగా రైలు పట్టాలమీద వెళ్తున్న రైలు మిణుగురుపురుగుల బారులా కనిపిస్తోంది. అది చేస్తున్న శబ్దం రచయితకు రెండోవైపు నెక్కడో మోటారు పని చేస్తున్న శబ్దంలా విన్పిస్తోంది. కొంత సేపట్లో అది చెట్ల చాటున మాయమైనా శబ్దం మాత్రం కొంతసేపటి వరకూ అలా విన్పిస్తూనే వుంది.

డాబా పక్కనున్న ఖాళీస్థలంలో వున్న గుడిసెలు గడ్డితో అల్లిన టోపీలు పెట్టుకున్న బెస్తవాళ్ళలా వున్నాయి. అందులో ఒక గుడిసెలోని ఒక పోర్షను లోంచి చంటిపిల్లాడి ఏడుపు విన్పిస్తోంది.

ప్రజల్ని ప్రభుత్వం మింగితే, ప్రభుత్వాన్ని కేపిటలిస్టులు మింగుతున్నారా అన్నట్టు లోకాన్ని చీకటి మింగితే, చీకటిని కొండ చాటు నుండి వస్తోన్న కారు మేఘాలు మింగుతున్నాయి. ప్రభుత్వమూ కేపిటలిస్టులూ మాత్రం ప్రజల్లో భాగం కారా అని ప్రశ్నించే అమాయకులకు "కారు.... కారు"మని సమాధానం చెప్తున్నట్టుగా వుందా చంటిపిల్లాడి ఏడుపు.

దాంతోపాటు "నీకేటి మూడిందిరా ఏదవన్నా ఏదవా- నన్ను పీల్చి పిప్పిచేసినా నీ యాకలి తీరేదట్రా" అని ఆకలితో విసుగ్గా కసురుకొంటూన్న గొంతు వాళ్ళప్ప గొంతు కాబోలు విన్పిస్తూంది.

డాబా ఇంటి నానుకుని ఖాళీ జాగాలో


# రెక్సోనా మీ చర్మాన్ని సంరక్షిస్తుంది...



# మృదువుగా మెరిసేలా ఉంచుతుంది

రెక్సోనాలో ఉంది
సహజసిద్ధమైన నాలుగు
నూనెల సమ్మేళనం

హపుషా (దేవదారు జాతి), లవంగ పట్ట, లవంగ, సరళం. రెక్సోనాతో స్నానం చెయ్యండి—అది మీ చర్మాన్ని మృదువుగా మెరిసేలా ఉంచుతుంది. మీరెంతో ఇష్టపడే పరిమళాన్ని చర్మంపై నిలిపి గుభాళింపజేసే రెక్సోనా మీ చర్మ సంరక్షణ కోసం సహజమైన సాధనం.




## రెక్సోనా మీ చర్మ సౌందర్యం కోసం

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-RX.76-203 TL1

# కొత్త రచయిత్రులు



**పు**ట్టింది కాకినాడ అయినా. పెరిగింది వేర్వేరు ప్రదేశాలు కావడం వలన స్వస్థలం అంటూ ఎలాంటి అనుబంధం లేదు.

ప్రస్తుతం ఉద్యోగరీత్యా హైద్రాబాదు నివాసం. సూపర్ వైజరుగా ఆర్ & బి.లో ఉద్యోగం.

వివాహమయింది. ఇద్దరు పిల్లలు - వంశీకృష్ణ, శిరీష.


రచన· చిత్రలేఖనంలో చిన్ననాటి నుంచి ప్రవేశం వుంది. తొలిసారిగా పాఠకులకు పత్రికాముఖంగా నన్ను రచయిత్రిగా పరిచయం చేసింది "ఆంధ్రజ్యోతి" వీక్లీ. నా మొదటి రచన "అడవిగులాబి". రెండవ రచన 'రూపసి- రూం నెంబర్ 7' "ఆంధ్రజ్యోతి" వారపత్రికలో 1967, 68 సంవత్సరాలలో ప్రచురింపబడ్డాయి. తర్వాత నా రచనలు 'ఆంధ్రప్రభ ఆంధ్ర పత్రిక, జయశ్రీ"- యిత్యాదిపత్రికలలో వచ్చినా రచనే నా వృత్తి కాదు కాబట్టి నేను పాత రచయిత్రిని కాలేకపోయాను.

హృదయాన్ని కదిలించే సంఘటనలు—అహ్లాదకరమైన వాతావరణం- యివి నాలోని రచనాసక్తికి ప్రేరేపణలు.

స్త్రీలని మానసిక సంకుచితత్వం నుండి బయటవేయగల రచనలు రావాలన్నది నా ఆశ.

—మన్నెం శారద

బాల గోపాలం




పెరిగిన వేపచెట్టు కొంతసేపు అమ్మోరు పూనిన మనిషిలా మాంచి ఊపుతో ఊగుతోంది. కొంతసేపు నల్లమందు కొట్టిన మనిషిలా నింపాదిగా జోగుతోంది.

ఎయిర్ కండిషన్డు గదిలో వరద బాధితుల గురించి ఎంతో విచారంగా ఆలోచిస్తూన్న మంత్రిగారిలా తన రచనలతో సంఘాన్ని, తద్వారా ప్రజల్ని ఎలా ఉద్ధరించాలా అని మాంచి ఫోజులో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు రచయిత.

ఆకలి కడుపులు గర్జిస్తూ ప్రపంచం మీద విరుచుకుపడుతున్నటుగా కొండ వెనకనుండి కారుమబ్బులు ఉరుముతూ వస్తున్నాయి. కొండల్ని కూడా ఖండించేస్తుందా అన్నట్టు మెరుపులు మెరుస్తున్నాయి. అన్యాయాలకు గురయ్యే ఆకలి కడుపుల్ని విప్లవ కవిత్వంపురికొల్పినట్టు, ఆ మేఘాలకు తోడు హోరుమంటూ గాలి మొదలైంది.

"ఓలమ్మో గాలె తీసినాది. కమ్మ లెగిరిపోతాయి గావాల" అని కొంతసేపు బెంగగాను, "లమ్మోలమ్మ.... నూకలకై నా యెల్నానుగాను" అని మరికొంతసేపు విసుగ్గాను. "ఓర్నాయనో ఆ సెట్టేటిలా వూగి పోతంది. ఇరిగిపోద్ది గావాల" అని యింకొంతసేపు భయంగాను, తెగిపోయిన గొలుసులా ఆలోచనలు ముక్కలు ముక్కలుగా వస్తున్నాయి గుడిసెలోని ఆడ మనిషికి. దానికితోడు పిల్లాడు యేడుపు మానకపోవడంతో పిచ్చెక్కినట్టయింది.

"ఓరయ్యోరే....వాల్లొల్లకోరా. ఉఁడుఁ ఏటీ గుంటడూ" అని వొళ్లోకి తీసుకుని "శొంశొన్నశొన్న" అంది. కాని గుంట డూరుకోకుండా గుక్కపెడుతూనే వున్నాడు. గుడిసెలోంచి వొంగి బయటికి గాల్లోకి తీసుకొచ్చింది. అప్పటికీ వూరుకోలేదు. అంతా చీకటిగా వుంది. ఆ చీకటిలో యేవీ లేకపోయినా. ఏవీ కనిపించకపోయినా. "అదుగోర సెందమావ. ఏదిరా...దాదా... అద్దద్గో ఏపసెట్టమ్మా అమ్మో యెంత పెద్దదో" అంటోంది. తలనిండా కళ్ళున్న రాక్షసి మొహంలా, తోకమీద నిలబడ్డ పాం పడగలా వుందా వేపచెట్టు. అంతే గుంట డూరుకున్నాడు.

రచయితకా వేపచెట్టు తను కథలెలా రాసినా ఆమోదించి ఏకండీగా తలలూపే పాఠకుల సమూహంలా కనిపిస్తోంది రచయిత పూర్వాశ్రమంలో ప్రేమకథలు రాసేడు. టీనేజ్ కుర్రాళ్ళనొక వూపు వూపేడు. సెంటిమెంటల్ స్టోరీస్ రాసేడు. టీనేజ్ అమ్మాయిల్చేత ఉత్తరాలు రాయించుకున్నాడు. రైటరీమణులు తలెత్తి ఆ రెండురకాల కథల్ని కలిపేసి సీరియళ్ళు రాసేసి ఆ రెండురకాల పాఠకుల్ని తమ పక్కకు తిప్పుకున్నారు. అప్పటికిగాని ధనస్వామ్యం పాదాలక్రింద నలిగిపోతూన్న జనంగూర్చి, సనాతన భావాల అడకత్తెర్లలో నలిగిపోతున్న జనం గూర్చి సంఘం చేస్తున్న అన్యాయాలకు గురౌతున్న జనం గూర్చి బాధపడుతూ బాగుపడుస్తూన్న మహా రచయితలు కనిపించలేదు. సాదా మనుషుల మంచి చెడ్డలూ, బాగోగులూ తనకి నిజంగా అవసరంలేకపోయినా, తన మనసులో వాళ్ళకి స్థానంలేకపోయినా సరే వాళ్ళ కథ వ్రాయడం గూర్చి తీవ్రంగా ఆలోచిం

చేస్తున్నాడు రచయిత.

అదిగో అప్పుడే వచ్చిందతని భార్యామణి "ఏవండీ. భోజనానికి లేవరూ...." అంటూ వరదబాధితుల గురించో, అగ్నిబాధితుల గురించో సుఖంగా కూర్చుని విచారంగా ఆలోచిస్తున్న మంత్రిగారిని తన చేతిలోని ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కలచివేసినట్టు భార్యామణి పిలుపు రచయితని కలతపెట్టేసింది.

"ఉండవే.... సువ్వొహ రివి. సమయానికి పిలుస్తావూ" అంటూ గాలిదుమారంలా ఆవిడమీద యెగిరిపోను రచయిత. కాని అంతవరకూ కొండచాటున పొంచివుండి వొక్కసారిగా బయటికి వచ్చిన వాయువ్యాఘ్రమూ. పర్జన్యాస్త్రమూ వొకేసారి వేసినట్టు దడదడా తళతళామంటూ మేఘం వచ్చేసింది.

అప్పటికే భార్యామణి పిట్టగోడ దగ్గరికి వచ్చి వేపచెట్టును చూడనే చూసింది. అది ఆవిడ కంటికి యెదుటివాడి ఆస్తి కలిపేసుకోడానికి తట్టిన ఐడియా వూపేస్తున్నవాడిలా కనిపించింది వేపచెట్టు. బాగా బలిసిన భీముడు వొకరోజు తిండిలేక కిరకిరలాడిపోతున్నట్టుగా కనిపించింది. అంతకన్న ముఖ్యంగా కొన్ని నెల్లపాటు వంటచెరకు కొరతలేకుండా వరమిచ్చే దేవతలా కనిపించింది.

ఇంకాసేపు రచయితా. అతని భార్యామణీ వేపచెట్టు గురించి దాబామీద సరదాగానూ, చంటిపిల్లాడూ. అతనితల్లీ దాబా క్రింద భయంగానూ ఆలోచించేవారేనేమో. కాని జానపద చిత్రంలో దుర్మార్గపు సేనాపతి భటులతో పాటు దోచుకోడానికి వస్తే ఇళ్ళల్లోకి పరిగెత్తి తలుపులు మూసుకున్నట్టు, హోరుమంటూ గాలి. దడదడమంటూ వానా రావడంతో వాళ్ళు ఆదరాబాదరా ఇళ్ళల్లోకి వెళ్ళిపోయేరు.

సంఘాన్నంతా కలిపేసి ముదచేసి సరికొత్త సమాజాన్ని తయారుచేసే క్లాస్ వార్‌లా వచ్చేసింది వాన. ఇలాంటి క్లాస్ వార్లూ. విప్లవాలూ మా ఇళ్ళలోకి ఎక్కడ వచ్చేస్తాయో అన్నట్టుగా అందరూ ఇళ్ళల్లోకిపోయి తలుపులు గడియ పెట్టుకుని కూచున్నారు. ఆ హోరుకీ. ఆ గాలికీ, ఆ జోరుకీ. ఆ వానకీ. ఆ చలికీ, ఆ జల్లుకీ ఇళ్ళలోనివాళ్ళు తాము చచ్చేపోయేమో, బతికే వున్నామో తెలియని వాళ్ళలా బిగుసుకూర్చున్నారు. ఆ గాలివానకి ఎదురీదలేక, ఆ చలికి పరిగెత్తలేక, ఆ ప్రళయానికి దిక్కుతోచక టిక్కు టిక్కుమంటూ నడుస్తున్నాయి గడియారంలోని ముల్లు, తలెత్తి టైము చూడ్డానికి భయపడి


## అరబ్ దేశాలలో ఉద్యోగం

ఖచ్చితమైన పద్ధతి, ప్రభుత్వ నిబంధనలు మరియు ఖాళీలు తెలుసుకునే విధానం మీకు తెలిసినట్లయితే గల్ఫ్ దేశాలలో నేరుగా ఉద్యోగంను మీరు పొందవచ్చు. స్త్రీలు / పురుషులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ మరియు అన్‌స్కిల్డ్ పనివార్లగా నెలకు మూడునుంచి పన్నెండు వేల రూపాయలవరకు జీతంపై ఉద్యోగావకాశాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇటీవల చాలామంది నేరుగా ఉద్యోగాలు పొందారు. పూర్తి సమాచారం మరియు 800 విదేశీసంస్థల యొక్క చిరునామాలు మరియు 100 మంది రిక్రూటింగ్ ఏజెంట్ల చిరునామాలు గల గైడు కొరకు ఇంగ్లీషు/హిందీలో మాత్రమే స్వంత చిరునామాగల కవరుతో మాకు వ్రాయండి.

GLOBE SERVICE INFORMATION CENTRE (REGD) (411)
WZ. H/24, New Mahabir Nagar, NEW DELHI-110 018.






ORDER FORM — POST TODAY


*The Manager* A P 10
*Springfield Agencies (Regd.), Delhi-110018*

*Dear Sir,*
*Please send me One Springfield Supershot-77 Air Rifle on Rs. 20 - per month instalment alongwith all the documents for possession. As per your instalment system I agree to pay the instalments regularly.*

NAME.............................. AGE......YEARS
ADDRESS..........................................
P.O .............. PIN ☐☐☐☐☐☐ DIST...........
OCCUPATION................ SIGN..............

FILL THIS FORM IN ENGLISH IN BLOCK LETTERS
DO NOT SEND ANY ADVANCE WITH THIS ORDER

## బాల గోపాలం




ఎవరైనా అడుగుదామని నాలుగ్గోడల మధ్యా అటూ ఇటూ తిరుగుతూన్నట్టుగా ఉంది పెండ్యులం.

రాజ్యాంగంలోని ఈక్వాలిటీ అన్న పదానికి తన రాజ్యంలో అర్థం లేదన్నట్టుగా సూర్యుడు తన లేత కిరణాలను మొదట భవనాలపైనా. క్రమక్రమంగా పెంకుటిళ్ళమీదా. చిట చివరగా పూరి గుడిసెల మీదా ప్రసరింపజేస్తూ ఉదయించేడు.

"ఏవండీ రాత్రేదో పెద్దగా చప్పుడైంది కొంపముంచి వేపచెట్టుగాని పడిపోయిందో యేమిటో" అంటూ భార్యామణి సుప్రభాతం పాడగానే రచయిత వందుంపుల్ల నోట్లో పెట్టుకుని గబగబా డాబాయెక్కేడు నిజాయితీలేనివాళ్ళని పట్టిచ్చే నిఘా విభాగం వారిలా రచయితమీద వాక్కాసారిగా తన కిరణాలని విసిరేడు సూర్యుడు. గింజలన్నీ దొంగరవాణా అయిపోతున్నాయర్రో అంటూన్నట్టుగా గోలగోలగా వందలకొద్దీ పక్షులు ఆకాశంలో ఎగురుతూ అరుస్తున్నాయి.

పిట్టగోడ దగ్గరికి వచ్చి చూసేడు రచయిత. చుట్టూవున్న గుడిసెలతో వేపచెట్టు పిల్లల కోడిలా వుండేది. తల్లి చాటు పిల్లలా ఆ వేపచెట్టు కింద ఆ గుడిసె బిక్కు బిక్కుమంటూ వుండేది. అటువంటిది జరాసంధుణ్ణి చీల్చి ఆ రెండు తునకలూ కలవకుండా తనే మధ్యన పడుకున్న భీముడిలా వుంది గుడిసెకు మధ్యగా పడిన వేపచెట్టు. వేపచెట్టు పడ్డం అటు పడ్డా ఇటు తన పెరటి గోడ నానుకుని పెరిగిందేమో గోడ కూడా కొంతమేర పడిపోవడం రచయిత కంటపడింది.

పెరట్లోకి ఎప్పుడు వెళ్ళిందో ఏమో తన భార్యామణి. గుడిసె ఓనరు పెళ్ళాం గొంతుకలెత్తి పెద్దగా దెబ్బలాడుకుంటున్నారు. గోడ పడిపోయి నష్టపోయాం కనుక వేపచెట్టైనా నష్టపరిహారంగా తమకే రావాలంటుంది భార్యామణి. ఆ వేపచెట్టు వేసింది తనే కాబట్టీను, అది తన జాగాలో ఉంది కాబట్టీను, పైగా తన గుడిసెమీద పడింది కాబట్టీను ఆ వేపచెట్టు తందేనంటూంది గుడిసె ఓనరు పెళ్లాం.

ముచ్చటపడిపోయేడు రచయిత. "ఏవిటమ్మా మా పడిపోయిన గోడ తిరిగి నువ్వు కట్టించి ఇచ్చేస్తావా నీ వేపచెట్టు నీ కొదిలేస్తాం. అయినా తెలీకడుగుతానూ ఈ జాగా నీదంటున్నావ్. ఈ వేపచెట్టు నీదంటున్నావ్ దానికేవైనా దాఖలాలున్నాయా, వుంచే చూపించు. అయినా గోడ నష్టపోయేది మేవూ. చెట్టు తీసుకునేది నువ్వానా? అదేం వీల్లేదు. దీనిమీద నువ్వు చెయ్యి వెయ్యడానికి వీల్లేదు" అంటూ భార్యామణికి సపోర్టు వెళ్ళేడు రచయిత. మగాడు రంగంలోకి దిగేసరికి వెనక్కి జంకి పోయింది అవతలి పార్టీ.

సినిమా సంగీతంలో చావు బాజాలాగా గుడిసె తాలూకు పడిపోయిన భాగంలోంచి చంటిపిల్లాడితల్లి గుండె బాదుకుంటూ ఏడుస్తున్న ఏడుపు మంచి రసకందాయంలో వున్న రచయితకి వినిపించలేదు. అది రానురాను దగ్గరపడి. "ఎవులు కొట్టేసుకుంతారో కొట్టేసుకోండిగాని తల్లీ అదేదో వేగి కానియ్యండమ్మా... రేత్రి గుడిసెమీదడిపోగానే గుంటడు దడుసుకుండు. ఒళ్ళు పేలాపగింజనాగా పేలిపోతంది. కళ్ళు తేలేస్సినాడు. సచ్చి మీ కడుపుల పుడతాను. అమ్మమ్మమ్మ జొరం మాతరోటుంటే గుంటడికియ్యండమ్మా" అంటూ కాళ్ళు పట్టుకుని అంది.

వార్‌ఫీల్డ్‌లో వున్న జనరల్ అయినా చచ్చే స్థితిలో వున్న శత్రు సైనికుడికి వైద్య సదుపాయం చేయించే సానుభూతి ఉంటుందేమోగాని రచయిత కాపాటి జాలి కూడా లేదంటానికి అతని మాటలే సాక్ష్యం. "వెళ్ళెళ్లు తల్లీ. వాటికి ధర్మాసుపత్రులున్నాయ్. మా గొడవలో మేవుంటే మధ్య నువ్వేవిటి తెల్లారుతూనె చావు మొర్రులు పెట్టకుండా తొందరగా వెళ్లమ్మా లేకపోతే మా వన్లవ్వవ్."

అంతేకాదు ఆలస్యం చేస్తే అమృతం విషమౌతుందో లేదోగాని పోలింగు బాక్సుల్లోని ఓట్లుకాటు వెయ్యబడతాయనీ రాత్రికి రాత్రే తలలు మారిపోతాయనీ రచయితకి బాగా తెలిసివుండాలి. అందుకే ఓ కర్రలు కొట్టేవాణ్ణి వెంటనే పురమాయించేసేడు.

రచనలెలా చేసినా తన దగ్గరకొచ్చేసరికి స్వార్థంతో కుళ్ళిపోయే నిజాయితీలేని రచనలని నరికి పారేసే పాఠక లోకంలా ఆ వేపచెట్టును ఒక్క పెట్టు పెట్టింది వాడి గొడ్డలి.



## తెల్ల వెంట్రుకలు

ఎక్కువగా పొగడాలని మేము అనుకోవడంలేదు. మా ఆయుర్వేదిక్ శివకాంతి ఆయిల్ వాడుటవలన తెల్ల వెంట్రుకలు సమూలంగా నల్లగా మార్చబడతాయి. అది మెదడు మరియు కాళ్ళకు శక్తిని పెంపొందిస్తుంది. దీని ఉపయోగాలతో పోల్చుకుంటే ధర స్వల్పము. పూర్తికోర్సు ధర రు. 28/- పోస్టేజి, ప్యాకింగు ఛార్జీలు అదనం. మీ చిరునామా ఇంగ్లీషులోనే వ్రాయండి.

GAZETTED TREATMENT CENTRE
P O Katrisarai (Gaya)